




# జాలియా

## 'లత'

(విశ్వకవి రవీంద్రుని కథానికకు అనుసరణం)

ఆమీనా : మనసున బాధలు పోవాలంటే, మమతాబంధము వదలాలంటే మనోవాంఛలే తీరాలంటే ద్రాక్షాసవమే త్రాగాలి. . . (పక పకా నవ్వు.)

జాలరి : అమ్మి నీకేమాయెనే నేడు ? పనిపాటలు వంటా ఏమి ? కొత్త వల అల్లిక పూర్తికానేలేదు, నావ బాగుచెయ్యనే లేదు.

ఆమీనా : తాతా, అక్క వచ్చింది.

జాలరి : ఎవరే ఆ అక్క ?

జాలియా : నేను.

జాలరి : సొరచేపలా మిలమిలలాడే ఈ పిల్ల వలవేయునా ? వలలో చిక్కునుగాని.

ఆమీనా : అక్క వంతు నేను చేస్తాను. తాతా, అక్క రాజకుమారి సుమా. .

జాలియా : ఆమీనా, నేనూ మామూలు మనిషినే. తాతా, నేనూ పని చేస్తాను. కావలసింది నీ ఆశ్రయం.

జాలరి : భగవంతుడు సృష్టించిన ఈ భూమి, వెలుగు, గాలి ఏ ఒక్కరివీ కావు. తల్లీ, నీవు ఇక్కడే వుండిపో.

జాలియా : ఇదుగో తాతా, ఈ బంగారు మొహరు తీసుకెళ్లి ఖర్చుపెట్టుకో ఇక వెళ్లు. .

ఆమీనా : అక్కా, రహమత్ ఏమయినాడు ?

జాలియా : మారువేషంతో అరకాన్ రాజమందిరంలో నౌకరుగా వున్నాడు. ఆమీనా, ఇటు చూడు. బహెన్, నీ హృదయంలో ప్రతీకారజ్వాల మండిపోవడంలేదా ? నీ మనస్సులో అగ్నిపర్వతంలాటి పగ రగిలి పోవటంలేదా ? చెప్పు, చెల్లీ, నీకు ఇలాంటి భావాలు కలగటమేలేదా ?

ఆమీనా: అక్కా, ఆనాడు అబ్బాజాన్ నిస్సహాయుడై అరకాన్ రాజమందిరంలో

తలదాచుకున్నాడు. . .దానికి కారణం ఔరంగజేబు పాదుషాకాదు. అనవసరమైన అధికార వాంఛ. తరతరాలుగా మొగల్ రాజకుటుంబానికి సంక్రమిస్తున్న శాపఫలితం. నెమలి సింహాసనంకోసం తండ్రినీ సోదరులనూ వారి మధ్యవున్న రక్తసంబంధాన్నీ అతిక్రమించగలిగిన ఒక పైశాచిక తత్వం. అదే కారణం. నీవు పెదనాన్నమీద పగదీర్చుకోటానికి అశక్తురాలవు. అందుకే అరకాన్ రాజకుటుంబం మీద నీకు పగ. రక్తగతమైన పైశాచిక తత్వం నిన్ను పీడిస్తున్నది.

జూలియా: అమీనా, అంతేకాదు. నేను సోదరిని, పుత్రికను. కాఫిర్లతో సంబంధానికి ఇష్టపడలేదని నిస్సహాయంగా తనదగ్గర తలదాచుకొన్న నా తండ్రినీ, సోదరినీ అరకాన్‌రాజు చంపించాడు. విధివశాత్తూ మనిద్దరం బ్రతికాం. మనం బ్రతకటానికి ఒకటే అర్థం....అది పగ తీర్చుకోవటం.

అమీనా : కాని సోదరీ, ఆ అరకాన్ రాజు మరణించాడు. ఇప్పుడు యువరాజు ఆ పదవిలో వున్నాడు. నీ పగకు ఇప్పుడు అర్థమే లేదు.

జూలియా : ఉన్నది. నా పగకు అర్థం వున్నది. ఆ యువరాజునే చంపి రక్తారుణాలైన ఆ హస్తాలతో నా తండ్రి ఆత్మశాంతికిగాను నమాజ్ చేస్తాను.

అమీ : అక్కా, మనలాగానే అతడు కూడా నిరపరాధి.

జూలియా : అమీనా, నిన్ను ఆజ్ఞాపిస్తున్నాను. షాహన్‌షా షాజహాన్ రక్తం మన రక్తనాళాల్లో ప్రవహిస్తున్నది. పిరికిపందలా మాట్లాడకు.

అమీనా: విషగ్రస్తమైన మొగల్ రాజరక్తం నా రక్తనాళాల్లో కూడా వుంది. నేనూ ఒక శాపగ్రస్తురాల్ని. (ఆగి) అక్కా, నీ ఆజ్ఞ శిరసావహిస్తాను. కాని ఒక సంగతి. మొగల్ రాజకుటుంబంలో బలవంతులైన సోదరుల ఆజ్ఞను బలహీనులైన సోదరులు అనుసరించి తీరతారు. ప్రస్తుతం అక్కమాటగా నేను నీ ఆజ్ఞ పాలించటం లేదు. షహజాదీ జూలియా ఆజ్ఞను బలహీనురాలైన అమీనాగా పాలిస్తున్నాను.

జూలియా: సోదరీ, నీ మనసు కష్టపెడితే నన్ను క్షమించు. కాని పగ తీర్చుకోక తప్పదు.

అమీనా: అక్కా, ఈ పల్లెవాని కుటీరమ్ము ఢిల్లీ సింహాసనంకంటె శాంతిపూరితమైనది. ఇక్కడ వీస్తున్న గాలి నా శరీరాన్ని ఆవరించిన యవ్వనం కంటె మధురంగా అపూర్వమూ, అర్థరహితమూ అయిన సుఖస్మృతితో నా మనసునూ, బ్రతుకునూ నింపివేస్తున్నది. సరే అక్కా, నీ విక్కడే కూర్చో ఇప్పుడే వస్తాను.

# డాలియా

(నేపథ్యంలో వీణాగానం)

జూలియా : ఎవరది ?

డాలియా : ఓ. తిన్ని అనుకున్నాను. తిన్ని ఎక్కడ ?

జూలియా : ఎవరు నువ్వు ?

డాలియా : నువ్వు నన్ను ఎరగవులే. తిన్ని ఏదీ ?

అమీనా: (నవ్వుతూ) అక్కా, డాలియా మాటలకు ఏమీ అనుకోకు. ఉత్త అల్లరి వాడు. డాలియా, ఏం చేశావు ?

డాలియా: నువ్వే అనుకొని వెనుకనుంచి కళ్ళు మూశాను.

అమీనా: బాగుంది. నేను అనుకున్నావా? నా కళ్ళు ఎప్పుడు మూశావు ? నువ్వు సాహసుడివే ?

డాలియా: కళ్ళు మూయడానికి అట్టే సాహసం అక్కరలేదు. అలవాటుంటే చాలు. అదీకాక అడవిమృగం కళ్ళు మూయటంలేదుగా? మూసేది ఆడపిల్ల కళ్ళేనాయె. అయినా కూడా ఇవ్వాళ భలే భయపడిపోయాను తిన్నీ.

అమీనా: ఉత్త అల్లరివాడివి. ముందు అక్కను క్షమాపణ కోరుకో. సలాం చెయ్యి. ఆ అలాగే. ఇక వెళ్ళి చేపలు వేగినయ్యేమో చూసిరా. వెళ్ళాడులే. నువ్వు కోప్పడకు, అక్కా ! డాలియా అంతే.

జూలియా: నీ వ్యవహారం నాకు అర్థం కావటంలేదు. ఎవరో వచ్చి నిన్ను ముట్టుకోటమా ? ఎంత సాహసం ?

అమీనా: నిజమే అక్కా. ఏ చక్రవర్తి కొడుకైనా, మరే మహారాజు కుమారుడైనా ఈ పని చేస్తే బాకు వాని గుండెలగుండా దూసుకుపోయేది.

జూలియా: నిజం చెప్పు. ఇక్కడ వీస్తున్న గాలి మధురంగా ఉండటానికీ, బ్రతుకులో ఇంత సౌందర్యం కనిపించడానికీ కారణం యీ అడవి యువకుడేనా ?

నిప్పులు చెరిగే ఎండలో బీచిలో వెల్లకిలా పడుకుని సముద్ర కెరటాల సౌందర్యాన్ని ఉస్వాదిస్తున్నాడు ఒకాయన. ప్రక్కగా పోతూ పంపోకరు అన్నారు— "ఎందుకు బాబూ ఈ శిక్ష. అలా చెమటలు కక్కుతూ ఈ ఎండలో పడి వున్నావు?" అని.
"అయ్యా, బీచికి రావాలని ఎన్నో ఏళ్ళుగా ఆశిస్తున్నా. ఈవేళ సెలవు దొరికింది. సెలవు రోజన్నా పూర్తిగా గాలి పీల్చుకోకూడదా!" అన్నాడు అతడు.

అమీనా: నాకు తెలియదు. కాని నాకు పని పాటలలో, అడవిలో ఒంటరిగా వెడుతున్నప్పుడు, నిర్జన నదీతీరంలో చీకటి వ్యాపించి అవ్యక్తమైన భయ మేదో నాలో పొటమరించినప్పుడు, డాలియా ఎక్కడనుంచో నాకు తోడు వస్తాడు.

జూలియా: అత నెవరు ?

అమీనా: నాకు తెలియదు.

జూలియా: తిన్నీ, నేడింకనూ డాలియా రాలేదా?

అమీనా: వచ్చాడు, తాతా. లోపల చేపలు వేయిస్తున్నాడు.

జాలరి: ఉత్త అల్లరివాడు. పసితనంలో అందరూ అంతే ననుకో. నిన్న నాచేతికి ఒక నవరను ఇచ్చి మూడు చేపలు తీసుకున్నాడు.

అమీనా: ఒక్క చేపకూడా ఇవ్వకుండా రెండు నవరసులు ఇమ్మన్నా ఇస్తాడు.

జూలియా: అతడు భాగ్యవంతుడా ?

అమీనా: నాకు తెలియదు...

* * * *

డాలియా: నదీతీరం నిశ్చలంగానే ఉంటుంది. కాని లోనున్న స్రోతస్సు మహా వేగంగా ప్రవహిస్తూ ఉంటుంది. స్త్రీ హృదయం కూడా అంతే చిన్నారీ. హృదయంలోని ఆ వేగానికి ఆనకట్ట కట్టి పైకి నిశ్చలంగా కనిపించడం వారికి అలవాటు.

జూలియా: కావచ్చు.

డాలియా: నాగరకతకు దూరంగా వూపిరి పీలుస్తున్న యీ ప్రదేశంలో కూడా బ్రతుకు అనేది అనివార్యం చిన్నారీ. ఈ పక్షుల కూతలలో, అపరిమితమైన యీ సౌందర్య సామ్రాజ్యంలో అంతులేని ఉత్సాహ వాహినిలో ఉన్నది ఒకటే. అది చైతన్యం. యీ దక్షిణ వాయువు నది అవతల ఉన్న మానవుల నుంచి ఒక్క చైతన్యాన్నే మోసుకొస్తున్నది. చాడీలూ, అబద్ధాలూ తేవటం లేదు.

జూలియా : డాలియా, ఎందుకివన్నీ చెబుతున్నావు ?

డాలియా: మనచుట్టూ ఉన్న ప్రాకృతిక జగత్తులో మనలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. అంతకంటే అందమైనదీ, సుఖదాయకమైనదీ మరొకటి లేదు. సరే, పోనీ, తిన్ని ఎక్కడ ?

జూలియా: తిన్ని లోపల ఉన్నది. చిన్నారి నీ ఎదుట ఉన్నది.

డాలియా: అవును చిన్నారికూడా తిన్ని లాటిదే. కాని ఏవో కొన్ని వికృతపుటూహలు చిన్నారి మనసును కలత పెడుతున్నట్టున్నాయి. అవు. ?

జూలియా: నీ కేమైనా కర్ణపిశాచి ఉన్నదా?

డాలియా: ఉన్నది. మనస్సును కూడా చదవ

గలసు చిన్నారీ..

జూలియా: ఇప్పుడు నా మనస్సులో ఏముందో చెప్పు ?

డాలియా: చెప్పిన తర్వాత కొట్టవు గద ?

జూలియా: కొట్టను.

డాలియా: అటుచూడు. ఏయసు జలజం అయితే వలపు భ్రమరంగా మారి నవనవోజ్వలమైన ఏదో నూతనరాగానికి తన సితారు శ్రుతి చేస్తున్నది. ఆకాశం వంక చూశావా? పగలు జలదం అయితే, సొగసు చాతకమై యుగయుగాలుగా తీరని తన తృష్ణాపరిపూర్తికోసం జలదం వంక ఆశగా చూస్తోంది.

జూలియా: డాలియా, ఇక చాలు. డాలియా, అటుచూడు. ఆ చెరువులో రెండు కలువలు ఉన్నాయి. రెండూ అందమైనవే. ఆ తుమ్మెదకు వాటిల్లో ఒకటే ప్రీతిపాత్రం. రెండో కలువ వాడి రాలిపోతుంది.

డాలియా: చిన్నారీ, నన్ను క్షమించు. చిన్నారీ, ఒక సంగతి. తుమ్మెదకు రెండు కలువలూ ఇష్టమే. కాని గర్విష్టి అయిన ఆ రెండో కలువపూవు అందుకు ఇష్టపడదు.

జూలియా: అనంతమైన ఆత్మార్పణలో త్యాగంకూడా ఉంటుంది డాలియా. అదిగో తిన్నీ వస్తున్నది. ఇక యీ సంభాషణ ఆపేద్దాం.

అమీనా: డాలియా, ఇక్కడున్నావా ? అక్కా! ఇవ్వాళ అడవిలో ఏమైందనుకున్నావు ? నీకు లేడి మాంసం ఇష్టం కదా అని ఒక లేడిపిల్ల కోసం వెతికాను. చివరకు కనుపించింది కాని చంపడానికి చేతులు రాలేదు. అంత అందాన్ని చంపి తినటం భావ్యం కా దనిపించింది.

డాలియా: నీ మనసు వెన్నపూస తిన్నీ, ఆరగించే అదృష్టవంతు డెవరో గాని.

అమీనా : ఎక్కడున్నాడో ఆ అందాల రాకుమారుడు ? ఎప్పు డొస్తాడో మరి ? రాకుమారుడైతే నన్ను కోరడు డాలియా. అక్కనే ప్రేమిస్తాడు.

జూలియా: అమీనా, ఏమిటా వాగుడు ? ఈ అరకాన్‌లో ఉన్నది ఒకే ఒక రాకుమారుడు. అతనే నన్ను వలచి వస్తే అతని హృదయంలో నింపేది ప్రేమ కాదు—కత్తి. చిందేది అరుణాధరాల మధువు కాదు—రు ధి రం.

డాలియా: (నవ్వి) తిన్నీ, నువ్వేం చేస్తావు ?

అమీనా: నా కోసం రాకుమారుడు రాడు, డాలియా. వచ్చినా నాకు అక్కరలేదు. ఈ అడివిలో విచ్చలవిడిగా ఎగిరే బుల్‌బుల్ పిట్ట స్వేచ్ఛాస్వనాల మాధుర్యంతో శ్రుతిలేని సితారు గీతం, ప్రతి చోటా తన బంగారు రంగును పులుముకున్న నీరెండ— ఇవి నాకు కావాలి, డాలియా. వీటినే నేను ప్రేమించి ఆరాధిస్తాను.

డాలియా: తిన్నీ, నీవెంత స్వేచ్ఛాప్రియవు. కాని రాజకుమారుడంటే చిన్నారి కెందు కింత కోపం ?

అమీనా: నీ వెప్పుడూ గొర్రెపిల్ల కథ వినలేదా ? వాళ్ల నాన్న చేసిన తప్పుకు తోడేలు దాన్నే చంపాలనుకుంటుందే ? అది.

జూలియా: అమీనా, నువ్వు లోపలకు వెళ్లు.

అమీనా : నే నన్నది నిజమేగా, అక్కా ? రాజకుమారుడు నిరపరాధి. అతన్ని. . .

జూలియా : అమీనా, షహజాదీ జూలియా బేగం నిన్ను ఆజ్ఞాపిస్తున్నది. వెళ్లు, లోపలికి.

అమీనా : సలాం ఆలేకుం, షహజాదీ. మీ ఆజ్ఞాపాలనం జరుగుతుంది. (వెడుతూ) శాపగ్రస్తం అయిన మొగల్ రాకుమారి ఉన్మాదిని కాకుండా రక్షించు, సర్వేశ్వరా. అదే నా ప్రార్థన.

డాలియా: (ఆశ్చర్యంగా) షహజాదీ జూలియా బేగం, షుజాకుమారి మొగల్ రాకుమార్తెలు. ఢిల్లీ సింహాసనానికి ఔరంగజేబు కుటుంబం తరువాత సరిఅయిన వారసులు.

జూలియా: అంతేకాదు. పితృమరణానికి కొంతవరకూ బాధ్యురాలు. పగ తీర్చుకోవాలి. ఇదే నన్ను జీవింపచేస్తున్నది. నాకు ఢిల్లీ సింహాసనం అవసరం లేదు. కావలసింది అరకాన్ యువరాజు మస్తకం.

డాలియా : మీ తండ్రికీ అతని తండ్రికీ మధ్య జరిగిన కథ ఏనాడో చెరిగిపోయింది. ఇప్పుడు అతడు నిరపరాధి.

జూలియా : డాలియా, ఈ విషయంలో నీ అభిప్రాయం నాకు అనవసరం. పగ తీర్చుకోవటం—అదే నా జీవితధ్యేయం.

డాలియా : సుకుమారమూర్తి, స్త్రీ, తన సౌకుమార్యాన్ని ఇలా నాశనం చేసుకోవటం నేను సహించలేను. తిన్నీతో చెప్పు, చిన్నారీ, నేను వెడుతున్నాను.

(వీణాగానం)

జూలియా : రహమత్ వుత్తరం వ్రాశాడు, అమీనా. అరకాన్ సింహాసనాన్ని కొత్తగా అధిరోహించిన కోడెత్రాచుకు జాలరి ఇంట్లో వున్న అందగత్తెల సమాచారం తెలిసిందట. అతడు రహస్యంగా నిన్ను చూశాడట. రేపు నిన్ను తన ప్రాసాదానికి తీసుకుపోయి వివాహం చేసుకుంటాడట.

అమీనా : అన్యాయం. దీనికి నే నొప్పుకోను. ఈ రాత్రే పారిపోదాం.

జూలియా : నీవు దీనికి ఒప్పుకుతీరాలి.

అమీనా : అక్కా. . .

జూలియా : అవును చెల్లీ. పగ తీర్చుకోటానికి మంచి అవకాశం. వివాహం నాటిరాత్రి యువరాజు ప్రాణం పోయి తీరాలి. ఇంతకన్న మంచి మార్గం లేదు.

ఒక కొత్త సినీమా తార గౌరవార్థం జరిగిన సభలో ఒక జడ్జిగారిని ప్రసంగించమని అడిగారు. ఆయన లేచి "ఈ అమ్మాయికి మంచి భవిష్యత్తు వుంది. జి. టి. ఎక్స్‌ప్రెస్‌లాగా ముందుకు పోతుంది. రాకెట్‌లాగా తారాపథంలోకి పయనిస్తుంది. బులెట్‌లాగా గుండెల్లోకి జొరబడుతుంది..." ప్రేక్షకుల్లోనుండి "కోయ్" అన్నా రెవరో. జడ్జిగారికి మాట పెగల్లేదు.

అమీనా : ఈ రాత్రి నృత్యానికి నేను అంగీకరించలేను. వేయి వూహలతో నన్ను సమీపిస్తున్న వివాహ మంగళమూర్తిని నేను చంపలేను. అయినా, అక్కా, నాకు జీవితం మీద వాంఛ పోలేదు. వూపిరి పీల్చి జీవించటంలో వున్న ఆనందాన్ని నేను పూర్తిగా అనుభవించలేదు.

జూలియా : నీకు డాలియా అంటే ఇష్టం. నీ జీవనవాంఛకూ చైతన్యానికీ అర్థం అతడే. అది నాకు తెలుసు. అయినా, సోదరీ, కర్తవ్యం పాలించటంలో అంతర్యానికెప్పుడూ అపజయమే. ఆ సంగతి గుర్తుపెట్టుకోవటం చాలా అవసరం.

అమీనా: అక్కా, అడుగో డాలియా. డాలియా, నేను రాజవధువును కాబోతున్నాను.

డాలియా: ఆ పదవిలో శాశ్వతంగా వుండాలని ఆశీర్వదిస్తున్నాను.

అమీనా : పిచ్చి బాబూ, నేను మళ్లీ తిరిగి రాను. నే వెళ్లేది అత్తగారింటికి అనుకుంటున్నావా ? (నవ్వి) మరణమందిరానికి. మా తొలి రేయి తెల్లవారేసరికి మా బ్రతుకులూ తెల్లవారుతాయి.

డాలియా: అవును. నష్టమే మరి.

అమీనా: (దుఃఖం ఆపుకుంటూ) ఇంక నాకేం మిగలలేదు. అక్కా, పెళ్లికూతురిని చేయి నన్ను. డాలియా, నా పెళ్లికి నువ్వు పాటపాడాలి తెలుసా ? పాట పాడాలి.

(వెళ్లిపోతుంది)

జూలియా: నీ అంతర్యానికి అర్థం కాదా డాలియా ? ఆమె నిన్ను ప్రేమిస్తున్నది.

డాలియా: ఇటుచూడు, చిన్నారీ! ఆమె ప్రేమ తుంచివేస్తున్నదానివి నువ్వు. ఆమె చేత నీవు పరిపాలింపచేసే కర్తవ్యపాలనతో మనశ్శాంతి నిద్దామని ప్రయత్నించటం నా దోషం కాదుగా ? ఇంతకూ ఆమెతో నీవూ వెడుతున్నావా ?

జూలియా : అవును.

డాలియా : సరే. నేను వెడుతున్నాను.

(షహనాయి)

అమీనా: తాతా, నన్ను ఆశీర్వదించకు తాతా. నీ ఆశీర్వచనం ఫలించకుండా, నీవు అసత్యవాదివి కావటం నాకు ఇష్టం లేదు.

జాలరి : ఏమిటమ్మా ఈ మాటలు, యువరాజు నిన్ను పెళ్లిచేసుకుంటాంటే ఆనందించాలిగాని ? ఏం తల్లీ, రేపు రాణివి అయి నాలాంటి ముసలిపల్లెవాడిని మర్చిపోతావా ?

అమీనా: తాతా. . . (ఏడుస్తుంది)

జాలరి : అమ్మా, నదిలో దొరికిన రోజు నుంచీ ఈనాటివరకూ నిన్ను చూడని క్షణం నాకు లేదు. వెళ్లిరా, అమ్మా. వెళ్లిరా. నేను నీకేం ఇవ్వగలను ? ఎప్పుడైనా నిన్ను చూడడానికివస్తే—ఈ వృద్ధుడు మా తాత, కళ్లు కూడా సరిగా కనిపించవు, లోపలికి రానియ్యమని నీ సేవకులతో చెప్పు. మా మహారాణిని దూరాన్నుంచే చూసి వెళ్లిపోతాను. నా చిట్టి తిన్ని మహారాణి. . .

అమీనా: అలా అనకు, తాతా, అలా అనకు. నీ తిన్ని ఏమి కాబోతున్నదో నీకు తెలిస్తే నువ్విలా మాట్లాడవు.

జూలియా: అమీనా, అమీనా, నీకు ఇష్టం లేకపోతే వెళ్లకు. నన్ను బాధించకు.

అమీనా: వెడతాను. ఇక్కడ నాకేమీ మిగలనప్పుడు వెళ్లక చేసేదిలేదు. (రహస్యంగా) తాతా, డాలియా కనిపించడం లేదు. అతనికి యీ ఉంగరం ఇచ్చివెయ్యి. నీ తిన్ని ఇక కనిపించదని చెప్పు. తాతా, నువ్వు వేళకు కూడు తింటూ ఉండు. నేను వెళ్లిపోయాక నిన్నెవరు చూస్తారు తాతా ?—పోనీ నాతో రాకూడదూ ? ఓ. నేను వెళ్లేచోటికి నీవూ త్వరలోనే వస్తావు. అక్కడ పగలూ, కార్చిచ్చూ ఉండవు. పరమసుందరమైన సత్యం ఒక్కటే అక్కడ ఉంటుంది. మరి వెళ్లొస్తాను.

జాలరి: సర్వసుఖాలూ అల్లా ప్రసాదిస్తాడు నీకు.

అమీనా: సర్వ సుఖాలూ అల్లా ప్రసాదిస్తాడు నాకు (నవ్వు). సర్వసుఖాలూ అల్లా ప్రసాదిస్తాడు నాకు (ఏడుపు).

* * * *

యువకుడు: సుందరీ, వలపుల దొరసానీ, నీకు స్వాగతం, ఒక సారి ఇటు చూడు.

అమీనా: అరకాన్ యువరాజుకు రాజనందిని అమీనా నమస్కరిస్తున్నది.

యువ: రాజనందినీ, నీవు పల్లెపిల్లవు కాదా ?

అమీనా: అయినా బాగుండేది. కాను. షుజా కుమార్తెని. నీతండ్రి, నాతండ్రిని ఆశ్రయం కోరివచ్చిన మిత్రుడిని చంపాడు. ఆ పాపానికి శిక్ష నువ్వు అనుభవించాలి. (మెల్లగా) నేను కూడా అనుభవిస్తాను.

యువ: నీవు విధించిన శిక్ష ఆనందంగా అనుభవిస్తాను మహారాజనందినీ. కానీ, యీ రాత్రి వృధా కానీయను. ఈ స్వర్గ సుఖానికి అంచుగా మరణశిక్ష కూడా ఆనందంగానే ఉంటుంది నాకు.

అమీనా: నన్ను క్షమించు, యువరాజా! నేనొక పల్లె యువకుడిని ప్రేమించాను. నానుంచి నీవు పొందగలిగింది ఏమీ లేదు.

యువ: ఎవరా అదృష్టవంతుడు ?

అమీనా: అతనిపేరు డాలియా. అంతకన్న నాకేమీ తెలియదు. తెలుసుకోవాలని నేనెనాడూ ప్రయత్నించలేదు.

యువ: నీవు పొరపాటు చేశావు రాజనందినీ. అతన్ని ప్రేమించానని చెపితే మనసులేని మనువుకు నేను ఆశపడేవాడిని కాను.

అమీనా: ఇందులో నీ తప్పులేదు యువరాజా. నేను మరొకని భార్యను కాబోతున్నానని తెలిసి కూడా డాలియా చలించలేదు.

యువ: నీకు అతనిమీద మనసయ్యిందని అతనికి తెలియదేమో.

అమీ: నేనెన్నడూ తెలియపర్చలేదు. దాచుకోవాలనికూడా ఎన్నడూ అనుకోలేదు. ఇప్పుడాలోచిస్తూంటే తప్పంతా నాదేననిపిస్తున్నది.

యువ: జరిగిందేదో జరిగింది. ఈ ఒక్క రాత్రీ నాకు ప్రసాదిస్తే నా తండ్రి పాపానికి నీవు నాకు మరణశిక్ష వేసినా ఆనందంగా తల ఒగ్గుతాను.

అమీనా: క్షమించాలి చిన్న దొరా! నా హృదయాన్ని అతడు గ్రహించకపోవచ్చును. నా ఆత్మార్పణకు దర్పం అడ్డురావచ్చును. అయినా అమీనా డాలియా ప్రియురాలు.

యువ: మీ మహమ్మదీయ సంప్రదాయం ప్రకారం పునర్వివాహం దోషం కాదు. నీవు నన్ను అనుగ్రహించవచ్చును.

అమీనా: లేదు దొరా, లేదు. అమీనా డాలియా ఆజ్ఞ లేనిది ఏపనీ చెయ్యదు. చివరకు యీ మరణమందిరంలో ప్రవేశించబోయేముందు కూడా అతని ఆజ్ఞ తీసుకున్నాను.

ఒక పత్రికలో "వధువు కావలెను" అన్న ప్రకటన చూచి ఒకావె దరఖాస్తు పెట్టుకుంది. వయస్సు, ఇతర వివరాలు అన్నీ ఇచ్చినా, "ఈమధ్య నేను తీయించుకున్న ఫోటో లేదు. కనుక చిన్నప్పుడు మా అమ్మ తీయించుకొన్న ఫోటో పంపుతున్నాను" అని వ్రాసింది ఆమె.

యువ: సరే. నీవు నన్ను చంపి పగదీర్చుకోవాలంటే ఇదిగో సిద్ధంగా ఉన్నాను.

అమీనా: అదీ నా కసాధ్యమే యువరాజా. దీని కంతకూ ఒకటే పరిష్కార మార్గం. అది నా మరణం. (నవ్వి) యువరాజా, ఇది మా అక్క నాకు అత్తవారింటికి వచ్చేటప్పుడు అరణంగా ఇచ్చింది. చూశారా, దీని తళుకులు ? డాలియా కన్నులు ఇలాగే ఉండేవి. అతని బుద్ధికూడా ఇంతే నిశితం. ఈ బాకుకు నా రక్తంతో దాహం తీరుస్తాను. ఒక్కమాట. నామృత దేహం డాలియాకు ఇవ్వండి. నది మలుపులో నేను తనతో తరచుగా కూర్చునే చోట నన్ను సమాధి చేయమని ప్రార్థించానని చెప్పండి. నా బలహీనతకు మా అక్కను క్షమించమనండి. తాత యీ దుఃఖాన్ని ఎలాగూ సహించలేడు. సెలవు.

యువ : తిన్నీ . . .

అమీనా : ఎవరు ?

యువ : తిన్నీ . . .

అమీనా : ఎవరు ?

యువ : తిన్నీ . . .

అమీనా : డాలియా, డాలియా, డాలియా.

యువ : అవును. ఈ అరకాన్ యువరాజు నీ అజ్ఞాత పల్లెయువకుడు డాలియా. ఆశ్చర్యపడుతున్నావా తిన్నీ ?

అమీనా: నేను చంపాలనుకున్నది నా డాలియానా ? అల్లా ఎంత కరుణామయుడు ? నాచేత ఆ పాపం చేయించలేదు. ఒక్కనాడూ చెప్పలేదేం డాలియా, నీవు యువరాజువని ?

యువ : ఎలా చెప్పను తిన్నీ ? నీ వెవరవో నాకు తెలుసు. నేను అరకాన్ యువరాజునని తెలిసిన రోజున అమూల్యమయిన నీ ప్రేమనుంచి వంచితుడనయ్యేవాడిని.

అమీనా : నీవు నా ప్రేమను గ్రహించలేదని ఎంత బాధపడ్డాను ? నిన్ను ఎంత నిందించాను ? ఈ విషయంలో అక్కనూ క్షమించు డాలియా. క్షమించాలి యువరాజా

యువ : అలాగే పిలు తిన్నీ. ఈ రక్తపిపాసతో రాజ్యకాంక్షతో కూడిన యువరాజా యువరాణులకన్న నది ఒడ్డున తిరిగే తిన్నీ, డాలియాలే అదృష్టవంతులు. మనం అలాగే జీవించడానికి ప్రయత్నిద్దాం తిన్నీ.

జూలియా: అమీనా.

అమీనా: అక్కా, నువ్విందాకటి నుంచీ వింటూనే వున్నావన్నమాట ?

జూలియా : అవును. రహమత్ సహాయంతో మీ ఏకాంత గృహంలోకి అక్రమ

(తరువాయి 56 వ పేజీలో)

ఏమో అన్నాడు. దాని ఫలితం మరునాడు తెలిసింది. బడిలో ఆ అబ్బాయి అందరినీ ఒక బెంచీలోంచి దూకమన్నాడు. అందరూ దూకారు. రవీంద్రుడు కూడా అలాగే చేశాడు కాని అతను దూకగానే ఆ అబ్బాయి 'హాం' అన్నాడు.

# రవీంద్రుడు

ఎందుకలా అన్నాడో ఆ మధ్యాహ్నమే తెలిసిపోయింది అందరు అబ్బాయిలు రవీంద్రుని 'అమ్మాయీ' అని పిలవసాగారు. సత్యం ఆ అబ్బాయితో ఏం రహస్యం చెప్పాడో తెలుసా? రవీంద్రుడు నిజంగా అబ్బాయి కాదనీ, వాళ్ళింట్లో ముద్దుగా ఉండటం వల్ల అతన్ని చదివించాలని ఇలా అబ్బాయి వేషం వేశారనీ అన్నాడు. పరీక్షించాలంటే అతన్ని బెంచిలోంచి దూకమంటే అబ్బాయిల్లాగా కుండ ఆడపిల్లలాగా ఎడమకాలు ముందు పెట్టి దూకుతాడనీ అన్నాడు. అలాగే పరీక్షించినప్పుడు రవీంద్రుడు ఎడమకాలే ముందుపెట్టి దూకాడు!

## 3

రవీంద్రునికి చిన్నప్పటినుంచీ చదువుకోవటమంటే చాలా ఆసక్తి. ఏ పుస్తకం దొరికినా చదివేసేవాడు. ఆ కాలంలో చిన్నపిల్లలకని వేరే పుస్తకాలు లేవు. అందుచేత పెద్ద పుస్తకాలు. చిన్నపిల్లలు చదువుకొనకూడని పుస్తకాలేమైనా ఉంటే దాన్ని పెద్దవాళ్ళు పిల్లల కంట్లో పడకుండా దాచేవారు. అలాటి పుస్తకాలలో ఒకటి 'దీనబంధు మిత్ర' అను వారు రచించినది. ఆ పుస్తకం ఒకటి వీళ్ళింట్లో ఒక ఆవిడ పెట్టుకొని చదువుకుంటోంది. దాన్ని చూచినప్పట్నుంచీ ఎలాగైనా దాన్ని తీసి చదవాలని రవీంద్రునికి ఆశ.

ఆవిడకు తమలపాకులంటే సరదా. కొంచంసేపట్లో ఆ పెట్టెను చూచింది. వెంటనే లేచింది పెట్టెను తేవటానికి. అప్పుడు తాళాలు కింద జారిపోయాయి. ఆవిడ దాన్ని చూడలేదు. అక్కడే కూర్చున్న రవీంద్రుడు వెంటనే తాళాలు తీసుకొని మెల్లిగా బయటికిపోయాడు. గంట సేపట్లో చదివి ముగించాడు.

★

# డాలియా

(20 వ పేజీ తరువాయి)

ప్రవేశం చేశాను. నీ కర్తవ్యనిర్వహణలో నీవు జంకితే నేను పూర్తి చేద్దామని.

అమీనా : అక్కా, ఈ అరకాన్ యువరాజు ఎవరో తెలుసా ? మన డాలియా ?

డాలియా: అంతా విన్నాను. కాని చెల్లీ...

అమీనా: మాట్లాడు అక్కా, ఏమిటి చెప్పబోయినావు ?

జూలియా: ఏంలేదు. అమీనా, మీరిద్దరూ సుఖంగా జీవించండి.

యువ : చిన్నారీ, ఇంత త్యాగమా, చిన్నారీ?

జూలియా : అవును, డాలియా. మానవ హృదయంలో మమతకు వున్న స్థానం పగకు లేదు. ప్రేమకు వున్నచోటు క్రౌర్యానికి లేదు. అనురాగానికి వున్న అధికారం అహంకారానికి లేదు. అందుకే ఈ త్యాగం. ఇందులో అపరిమితమైన తృప్తి వున్నదని ఇప్పుడు తెలుసుకోగలిగాను డాలియా.

యువ: నీవు చిత్రమైన స్త్రీవి చిన్నారీ.

జూలియా : చిత్రమైనదాన్ని అయినా, స్త్రీని కదా డాలియా ?

యువ: నన్ను క్షమించు చిన్నారీ.

జూలియా: ఎందుకు ? అరకాన్ యువరాజు డాలియా కాకుండా అరకాన్ యువరాజే అయితే నే నెన్నటికీ క్షమించిఉండేదాన్ని కాదు. నేను కూడా బలహీనురాలినే, డాలియా. ఇందులో నాకు స్వార్థం ఉన్నది. అమీనా హృదయ మార్పానికి కారణం ఇప్పుడు గ్రహించాను. ఇదొక అవిచ్ఛిన్నమైన జీవన స్రవంతి. దీనికి అవధులూ హద్దులూ లేవు.

యువ: చిన్నారీ, ఇంకా ఇప్పుడు కూడా హృదయాన్ని విప్పలేవా ? నువ్వు యీ సమయంలో కూడా ఇంకా దర్పాన్ని వదలవా ? చెప్పు, చిన్నారీ చెప్పు.

జూలియా : డాలియా, అటుచూడు, ఆ ఒర. అందులో రెండు కత్తులు ఇముడవు. అదీ కాక అందులో ఒకే కత్తికి రెండు వైపులా పదునుంది. అది మరీ ప్రమాదం.

యువ: ఆ ఒర బలమైనది చిన్నారీ. ఆ కత్తి పదునుకు గాయాలయినా అవి అలంకరించుకున్న మంకెనపూవులు గానే భావిస్తుంది.

జూలియా: వద్దు యువరాజా వద్దు. అసంభవాన్ని ఆశాజనకాలుగా మార్చకు. అనర్హుల్ని సింహాసనాసీనుల్ని చేయకు. తేనెపట్టులో రెండు రాణులను ఇముడ్చడానికి ప్రయత్నించకు. ఈ జీవితంలో ఇక నీకు కనిపించడానికి ప్రయత్నించను. మరి సెలవు. చెల్లీ, సుఖంగా జీవించు. తాతను చూస్తూ జీవితం గడుపుకుంటాను. అంతకన్నా మరేమీ ఆశించను. క్షమించి సెలవియ్యి , . .

అమీనా: నీ అంతర్యానికి అర్థం కాదా డాలియా ? ఆమె నిన్ను ప్రేమిస్తున్నది.

డాలియా: నీ విషయంలో సరిగా ఆమెకూడా ఇలాగే అన్నది. నదీతీరం నిశ్చలంగానే ఉంటుంది. దానిలో ఉన్న స్రోతస్సు మహావేగంగా ప్రవహిస్తూ ఉంటుంది. స్త్రీ హృదయం కూడా అంతే. ఆ మధువు ఇలా అందుకో.

అమీనా: అక్క ఎక్కడికి వెడుతుంది?

డాలియా: యుగయుగాలనాటి స్త్రీత్వానికి ప్రతినిధి. ఆమె ఎక్కడికి వెడుతుంది? స్త్రీత్వంలో జీవిస్తుంది.

అమీనా: డాలియా.

డాలియా: తిన్నీ, నీవు ఎప్పుడూ ఆలాపిస్తావే, ఒమార్ కవి గీతం? ఏదీ మరొక్కసారి ఆలాపించు. మధువుకన్న మధురమైన నీ అధరాన్ని కదిలించి నా గుండెలలో సితారుగీతం ఆలాపించు. (మెల్లగా) చిన్నారీ, ఇవి నీ స్మృతి మాధుర్యం. నీవు నాలో జీవించే ఉన్నావు.

అమీనా : మనసున బాధలు పోవాలంటే
మనో వాంఛలే తీరాలంటే
మమతాబంధము సడలాలంటే
ద్రాక్షాసవమే త్రాగాలి.

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

★